ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సంక్షిప్తి

ఖైదీలు – కేంద్రకారాగారం, రాజమహేంద్రవరం – పిన్నబోయిన కోటేశ్వర రావు S/o చిన్న మాల కొండయ్య, ఖైదీ నెంబర్.6727 - పెరోలు (15) రోజులు పొడగింపు - ఉత్తర్వుల మంజూరు చేయడమైనది.

ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెంబర్.70 **తేది:24.01.2024**

ఈ క్రింది వాటిని చూడండి:-

1. ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్. 1454, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేదీ: 30.11.2023
2. పిన్నబోయిన కోటేశ్వర రావు S/o చిన్న మాల కొండయ్య, ఖైదీ నెంబర్.6727, కేంద్రకారాగారం, రాజమహేంద్రవరం యొక్క ధరఖాస్తును, శ్రీ పిన్నెలి రామకృష్ణ రెడ్డి, MIA, ఆంధ్ర ప్రదేశ్, వారి ద్వారా తేదీ. 04.01.2024

-000-

ఉత్తరువు :-

1973, క్రిమినలు ప్రొసీజరు కోడు (1974లో 2వ కేంద్ర చట్టం) లోని 432వ విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని ప్రభుత్వ ప్రత్యేక కేసుగా భావించి **ఏ.పి.ప్రిజన్ రూల్స్, 1981లోని రూల్ 17 మరియు రూల్ 21 ని సడలిస్తూ**, కేంద్రకారాగారం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా జైలులో వుంచిన పిన్నబోయిన కోటేశ్వర రావు S/o చిన్న మాల కొండయ్య, ఖైదీ నెంబర్.6727, శిక్ష పడిన ఖైదీకి అమలు చేయాల్సిన శిక్షను పైన పేర్కొన్న **జి.ఓ.ఆర్.టి.నెంబర్.** 1454, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేదీ: 30.11.2023 లో మంజూరయిన పెరోలు కాలం ముగిసిన తేదీ నుండి మరికొంత కాలం **24.01.2024 నుండి 07.02.2024** అనగా (15) రోజులు వరకు అమలు కాకుండా ఇందుమూలంగా నిలుపుదల చేయడమయినది **మరియు తదుపరి పెరోలు పొడగింపు ఉత్తర్వులు ఇవ్వబడవు.** ఈ నిలుపుదల ఆయన మీద ఎలాంటి ప్రతికూల నివేదిక లేకుండా వుండడం తదితర మామూలు నిబంధనలకు లోబడివుండాలి. గడువు తేదీనాడు ఆయన కారాగారానికి రిపోర్టు చేయవలసినదిగా ఆదేశించడమైనది.

2. పై ఖైదీ, గడువు తేదీనాడు కారాగారానికి వచ్చి తనకు తాను లొంగిపోనియెడల, ఆయనను అరెస్టుచేసి కారాగారానికి పంపవలసినదిగా సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, పల్నాడు జిల్లా, నరసరావుపేట వారిని ఆదేశించడమైనది.

(ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు ఉత్తరువు క్రింద, వారి పేరిట)

హరీష్ కుమార్ గుప్త

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి

ఈ క్రింది వారికి :-

సూపరింటెండెంటు ఆఫ్ జైల్స్, కేంద్ర కారాగారం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.

సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, పల్నాడు జిల్లా.

జిల్లా ప్రొబేషను అధికారి, బాలల సంక్షేమము, సంస్కరణలు సర్వీసులు

మరియు వీధి బాలల సంక్షేమ శాఖ, గుంటూరు, గుంటూరు జిల్లా.

Copy To:

పిన్నబోయిన కోటేశ్వర రావు S/o చిన్న మాల కొండయ్య, ఖైదీ నెంబర్.6727,

రచ్చమల్లపాడు-గ్రామం, వెల్దుర్తి మండలం, పల్నాడు జిల్లా

జైళ్ళ మరియు సంస్కరణ సేవల డైరెక్టర్ జనరల్,సి.ఎన్.ఆర్.పారడైస్,ఎన్.హెచ్-5, సర్వీసు రోడ్,

తెనాలి ఫ్లైఓవర్ జంక్షన్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503, ఆంధ్ర ప్రదేశ్.

SF/SC

// ఉత్తరువు ద్వారా పంపడమైనది //

విభాగాధికారి